# కాంగ్రెస్‌వి హత్యా రాజకీయాలు

■ అధికారం కోసం ఏమైనా చేస్తారు
■ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం హేయమైన చర్య
■ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి


నారాయణఖేడ్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, అక్టోబర్ 31 : సీఎం కేసీఆర్ నేతృత్వం లోని బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదేండ్లలో తెలంగాణలో ఊ హించని రీతిలో అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే మహారెడ్డి భూ పాల్‌రెడ్డి అన్నారు. పచ్చని తెలంగాణలో కాంగ్రెస్ రక్త చరిత్ర కు తెరలేపిందన్నారు. మంగళవారం నారాయణఖేడ్‌లో నిర్వ హించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఫ్యాక్షన్ రాజకీ యాలతో తెలంగాణ రాష్ట్రాన్ని అల్ల కల్లోలం చేయాలని చూస్తున్నదని ఆరోపించారు. సోమవారం మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్ని కల ప్రచారంలో దూసుకుపోతుం డడం, ప్రజల్లో వస్తున్న స్పందనతో బీఆర్ఎస్ మెజార్టీ స్థానాలు దక్కిం చుకుంటుందని సర్వేలు చెబుతుం డడంతో ఓటమి భాయమని తెలిసి కాంగ్రెస్ నాయకులు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు విద్వేషపూరిత ప్రసంగాలతో ప్రజల మనసులను కలుషితం చేస్తున్న కారణం గానే ఇటువంటి ఘటన జరిగినట్లు భావిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ఓడిపోతున్నా బుద్ధి మార్చుకోని కాంగ్రెస్ నాయ కులు ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన దాడిని డ్రామాగా చిత్రీకరించే ప్రయత్నం చేసి విఫలమైనదన్నారు. దాడి చేసిన వ్యక్తి ఫొటోలను మార్ఫింగ్ చేసి బీఆర్ఎస్, బీజేపీకి చెందిన వాడిగా చూపే ప్రయత్నం చేయడం కాంగ్రెస్ దిగజారుడుత నానికి నిదర్శనమన్నారు. ప్రజల ఆదరాభిమానాలతో రెండు సార్లు ఎంపీగా గెలిచి ప్రస్తుతం దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నం కేసును పోలీసులు తీవ్రంగా పరిగణించాలని, దోషులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. హత్యా రాజకీ యాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మం డలాధ్యక్షుడు పరమేశ్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు సత్యపాల్‌రెడ్డి, జుజాల్‌పూర్ సర్పంచ్ జైపాల్‌రెడ్డి ఉన్నారు.


గన్‌మెన్లకు రివార్డులు అందజేస్తున్న ఎస్పీ రూపేశ్

## ఎంపీ గన్‌మెన్లకు రివార్డులు

■ ఎంపీ ప్రభాకర్‌రెడ్డి ప్రాణాలను కాపాడిన సెక్యూరిటీకి రివార్డులు అందజేసిన ఎస్పీ రూపేశ్

సంగారెడ్డి, అక్టోబర్ 31 : ప్రాణాలకు తెగించి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని కాపాడిన పర్సనల్ సెక్యూరిటీ అధికారులను (గన్ మెన్స్) ఎస్పీ రూపేశ్ అభినందించి, రివార్డులు అందజేశారు. మంగ ళవారం ఎస్పీ కార్యాలయంలో ఎంపీకి రక్షణగా విధులు నిర్వహిం చిన సెక్యూరిటీ సిబ్బంది ఏఆర్ హెడ్‌కానిస్టేబుళ్లు ప్రభాకర్, గంగారా ంలను అభినందించి రివార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వీవీఐపీలకు సెక్యూరిటీగా విధులు నిర్వహించే పోలీసు లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై ఒక వ్యక్తి కత్తితో దాడి చేశాడని తెలిపారు. పక్కన ఉన్న గన్‌మెన్ తక్షణమే స్పందించి దాడి చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారని, గాయపడిన ఎంపీని గజ్వేల్ ప్రభుత్వ దవాఖానకు తరలించగా, మెరుగైన వైద్యసేవలకు యశోద దవాఖానలో చేర్పించారన్నారు. పర్సనల్ సెక్యూరిటీ అధికారుల తక్ష ణమే స్పందించడంతో ఎంపీని కాపాడారని అభినందించారు.

## కాంగ్రెస్ నాయకుడు 'గాలి' దారెటు

■ అనుచరులతో గాలి అనిల్ కుమార్ సమావేశం

హత్నూర, అక్టోబర్ 31 : కాంగ్రెస్ పార్టీలో ఓ వర్గానికి చెందిన నా యకులు, కార్యకర్తలు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. ఎమ్మెల్యే టికెట్ కేటాయింపుపై అసంతృప్తికి గురవుతున్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాలి అనిల్‌కుమార్ నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఆశించాడు. కొన్నేండ్లుగా కాంగ్రెస్ కార్యక్రమాలు నిర్వహిస్తూ హత్నూర మండలంలో పార్టీ పటిష్టతకు కృషి చేశాడు. కాగా, నర్సాపూర్ నియోజకవర్గంలో పోటీ చేయనున్న అభ్యర్థికి టికెట్ కేటాయింపుపై అనిల్‌కుమార్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీంతో తన అనుచరులతో కలిసి భవిష్యత్ కార్యాచరణపై సమావేశం నిర్వహి స్తున్నారు. హత్నూర మండలం సాదుల్లానగర్ శివారులోని ఫాంహౌ స్‌లో మంగళవారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు.

## ఎమ్మెల్యేపై కేసును డిస్మిస్ చేసిన సుప్రీం

పటాన్‌చెరు, అక్టోబర్ 31 : పటాన్‌చెరు శాసనసభ్యుడు గూడెం మహిపాల్‌రెడ్డిపై ఇటీవల వేసిన కేసును సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. న్యాయమూర్తులు సుందరేష్, అరవింద్ కుమార్‌తో కూడిన ద్విసభ బెంచ్ మహిపాల్‌రెడ్డిపై వేసిన కేసును తోసిపుచ్చుతూ తీర్పు ఇచ్చింది. హైకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే సవాల్ చేయకుండా ఆలస్యంగా సవాల్ చేసిన కారణంతో ధర్మాసనం కేసును తోసిపుచ్చింది.

# బీఆర్ఎస్‌లో 'యువ' ఉత్తేజం

■ సీఎం కేసీఆర్ వెంటే యువత
■ కారెక్కిన గుమ్మడిదల మండల యువకులు
■ ఇంటింటికీ ఎన్నికల హామీలను వివరించాలి
■ బీఆర్ఎస్ నాయకుడు గూడెం సంతోష్‌రెడ్డి

గుమ్మడిదల/ పటాన్‌చెరు, అక్టోబర్ 31 : యువత చూపు బీఆర్ఎస్ వైపు ఉన్నదని సీనియర్ నాయకుడు గూడెం సంతో ష్‌రెడ్డి అన్నారు. గుమ్మడిదల మండలపరిధిలో కొత్తగా ఓటు హక్కు వచ్చిన 50 మంది యువకులు మంగళవారం యువ నాయకుడు శ్రీకాంత్‌చారి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి సంతోష్‌రెడ్డి బీఆర్ఎస్ కండువాలను వేసి స్వాగతిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి హ యాంలో పటాన్‌చెరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. బీఆర్ఎస్ సర్కారు అమలు చేసిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి వ్యక్తికి అందుతున్నాయ న్నారు. ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి నిరుద్యోగ యువతకు సొంత నిధులతో శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తున్నా రని తెలిపారు. పటాన్‌చెరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయ డానికి మహిపాల్‌రెడ్డి సొంతంగా మ్యానిఫెస్టోలో నవరత్నాల పథకాలను ప్రకటించారన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయనున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని యువకులను కోరారు. కార్యక్రమంలో సోషల్‌మీడియా మండలాధ్యక్షుడు ఫయాజ్ షరీఫ్, బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు రాము, నాయకులు మద్దీ శేఖర్‌రెడ్డి, మద్దు రాజశేఖర్, భాస్కర్, శివ పాల్గొన్నారు.

### తెల్లాపూర్ మున్సిపాలిటీలో భారీగా చేరికలు

పటాన్‌చెరు నియోజకవర్గవ్యాప్తంగా బీఆర్ఎస్‌లో చేరిక లు జరిగాయి. బీఆర్ఎస్ నేతలు గూడెం మధుసూదన్‌రెడ్డి, విజయ్‌భాస్కర్‌రెడ్డి సమక్షంలో తెల్లాపూర్ మున్సిపల్‌లోని ఈ దుల నాగులపల్లి, వెలిమెల గ్రామాలకు చెందిన ఆటో డ్రైవర్లు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో వంగరి అశోక్, శంకర్, మంగలి వినోద్, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రకుమార్ ఉన్నారు.

పటాన్‌చెరులో జీఎమ్మార్ కన్వెన్షన్‌హాల్ వద్ద మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, బీఆర్ఎస్ నేత గూడెం మధు సూదన్‌రెడ్డి సమక్షంలో వివిధ గ్రామాలకు చెందిన 70 మంది యువకులు జీవన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు.


గుమ్మడిదల : సంతోష్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన యువకులు


పటాన్‌చెరు : గూడెం మధుసూధన్‌రెడ్డి, విజయ్‌భాస్కర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ఆటోయూనియన్ నాయకులు

# జాతీయ సమైక్యత పెంపొందించాలి

■ కలెక్టరేట్, పోలీస్ కార్యాలయాల్లో రాష్ట్రీయ ఏక్తా దివస్ వేడుకలు

సంగారెడ్డి/ సంగారెడ్డి కలెక్టరేట్, అక్టోబర్ 31 : కలెక్టరేట్‌లో మంగళవారం రాష్ట్రీయ ఏక్తా దివస్ నిర్వహించారు. సర్దార్ వల్ల భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సర్దార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. దేశ ఐక్యత, సమగ్రత, భద్రత కాపాడటానికి అంకి తభావంతో కృషి చేస్తానని అధికారులు, ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీఆర్వో నగేశ్, వివిధ శాఖల అధి కారులు, కలెక్టరేట్ ఏవో, ఉద్యోగులు పాల్గొన్నారు.

దేశ ఐక్యతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో కృషి చేశారని, ఆయన జయంతిని జాతీయ ఐక్యత దినోత్సవంగా నిర్వహిస్తు న్నట్లు సంగారెడ్డి ఎస్పీ రూపేశ్ అన్నారు. జిల్లా పోలీసు కార్యా లయంలో ఏక్తా దివస్ పురస్కరించుకుని వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి నివాళులర్పించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి కల్యాణి, డీఎస్పీ బాలాజీ, ఐటీ సెల్ డీఎస్పీ రఘు, ఎస్‌డీ ఇన్‌స్పెక్టర్ శివ లింగం, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ రమేశ్, కం ట్రోల్‌రూమ్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్, ఆర్ఐలు రాజశేఖర్, రామరావు, సూపరింటెండెంట్లు వెంకటేశం, అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.


పోలీసులతో ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్పీ రూపేశ్


వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

# అభ్యర్థులు అనుమతులు పొందాలి

■ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలి
■ సంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి శరత్

సంగారెడ్డి కలెక్టరేట్, అక్టోబర్ 31 : స్వేచ్ఛాయుత వాతా వరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రతిఒక్కరూ సహకరిం చాలని సంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శరత్ సూచించారు. మంగళవారం ఎస్పీతో కలిసి కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నామినేషన్ల ప్రక్రియ, ఎన్నికల నిర్వహణ, ఎన్నికల కమి షన్ నిబంధనలు, ఖర్చుల రిజిస్టర్ నిర్వహణపై అవగాహన కల్పించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్ ప్రక టించిన నేపథ్యంలో నిబంధనలు అమలులో ఉన్నాయని గుర్తు చేశారు. ఈ నెల 3న ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించడంతో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని, ఈ నెల 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ గడువు ముగుస్తుందన్నారు. అభ్య ర్థులు తమ నామినేషన్లను ఈ నెల 10వ తేదీ సాయంత్రం 3 గంటల లోగా వేయాలన్నారు. నామినేషన్లకు సంబంధించిన నియమ నిబంధనలను కలెక్టర్ శరత్ వివరించారు.


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి శరత్

సంగారెడ్డి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బం దీగా అమలు చేస్తున్నామన్నారు. నగదు, మద్యం రవాణాను అరికట్టడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. అభ్యర్థులు ప్రతి ఖర్చుకు సంబంధించి వివరాలను నమోదు చేయాలన్నారు. నామినేషన్ నమోదైన నాటి నుంచి ఈ నెల 30 వ తేదీ వరకు ఖర్చు వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. కరపత్రాలు, పోస్టర్లు, సోషల్ మీడియా, ప్రొమోలిం గ్, ప్రకటనలకు ముందుగా మీడియా సర్టిఫికేషన్ అండ్ మాని టరింగ్ కమిటీ అనుమతి పొందాలని, సభలు, సమావేశాలకు ముందస్తు అనుమతి పొందాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీఆర్వో నగేశ్, నోడల్ అధికారులు, రాజ కీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.